


Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com




ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 626 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర మంగళవారం 30 డిసెంబర్ 2025 పేజీలు : 4 వెల : అమూల్యం

## ప్రజాభీష్టం మేరకు జిల్లాల పునర్వ్యవస్థీకరణకు

# క్యాబినెట్ ఆమోదం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేసినట్లు మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోని పలు జిల్లాల స్వరూపాన్ని మార్పులు, చేర్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయని వివరించారు.సమావేశం అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో మార్పులు జరిగాయని, 9 జిల్లాలను యథాతథంగా కొనసాగించనున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం ప్రాంతాలను కలిపి ఒక మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. అలాగే, బనగానపల్లె, అడ్డరోడ్డును కొత్త రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేయనున్నారు. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉన్నప్పటికీ, జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మారుస్తున్నట్లు ప్రకటించారు. పెనుగొండ పేరును 'వాసవీ పెనుగొండ'గా మార్చే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది.గత ప్రభుత్వం ఎలాంటి శాస్త్రీయత, ప్రజాభిప్రాయం లేకుండా జిల్లాల విభజన చేపట్టిందని, దానివల్ల తలెత్తిన సమస్యలను ఇప్పుడు సరిదిద్దుతున్నామని మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ విమర్శించారు. పారదర్శకంగా వ్యవహరించి ఉంటే ఈ గందరగోళం ఉండేది కాదన్నారు. పోలవరం పరిసర ప్రాంతాలతో పాటు, రాయచోటిని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అనగాని తెలిపారు

మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల అమలులో వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనకు రూ.3 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, కొప్పర్తి, ఓర్వకల్లు వంటి ప్రాంతాలకు పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రహదారి నిర్మాణం జరుగుతోందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి పూర్తి సహకారం అందుతోందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలా కాకుండా, పథకాలకు మహనీయుల పేర్లు పెడుతున్నామని, ఈ అంశంపై కూడా క్యాబినెట్‌లో చర్చ జరిగిందని ఆయన పేర్కొన్నారు.జిల్లాల పునర్వ్యవస్థీకరణతో పాటు, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం, విశాఖపట్నంలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు వంటి ఇతర కీలక నిర్ణయాలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలతో పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది




# ఏపీ ప్రభుత్వ సలహాదారుగా మంతెన సత్యనారాయణ రాజు



ప్రకృతి వైద్య రంగంలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రకృతి వైద్య సలహాదారుగా ఆయనను నియమిస్తూ ప్రభుత్వం అధికారికంగా జీవో జారీ చేసింది. ఇకపై ఏపీలో ప్రకృతి వైద్య విధానాల ప్రోత్సాహం, ప్రజల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య విధానాల రూపకల్పనలో డాక్టర్ మంతెన ప్రభుత్వానికి సలహాలు అందించనున్నారు.మంతెన సత్యనారాయణ రాజు గత కొన్ని దశాబ్దాలుగా ప్రకృతి వైద్యాన్ని ప్రజల జీవితాలకు దగ్గర చేసే ప్రయత్నంలో ముందుండి పనిచేస్తున్నారు. మందులపై ఆధారపడకుండా ఆహార నియమాలు, జీవనశైలి మార్పుల ద్వారా అనేక రుగ్మతలకు ఉపశమన మార్గాలు చూపించారు. విజయవాడ సమీపంలోని ఉండవల్లి కరకట్టపై ఏర్పాటు చేసిన 'ప్రకృతి చికిత్సాలయం' ద్వారా వేలాది మందికి సేవలందించారు. అలాగే విజయవాడ, నరసాపురం ప్రాంతాల్లో కూడా ఆయన ఆధ్వర్యంలో ఆరోగ్యాలయం కేంద్రాలు పనిచేస్తూ ప్రజలకు వైద్య సహాయం అందిస్తున్నాయి. టీవీ చానళ్లు, యూట్యూబ్ చానళ్ల వంటి వివిధ మాధ్యమాల ద్వారా కూడా ఆయన ప్రకృతి వైద్య విధానాన్ని విస్తృతం చేస్తున్నారు.ప్రజారోగ్యాన్ని కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల్లో ప్రకృతి వైద్యానికి ప్రత్యేక స్థానం కల్పించాలనే లక్ష్యంతోనే ఈ నియామకం చేసినట్లు సమాచారం. ఆధునిక వైద్యం తో పాటు ప్రత్యామ్నాయ చికిత్సా విధానాలను సమన్వయం చేస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేయాలన్న దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**కార్టూనిస్ట్ శ్రీధర్ కు కూడా కీలక పదవి**

ఇదే సమయంలో, మాస్ కమ్యూనికేషన్ రంగంలో అనుభవం ఉన్న పోచంపల్లి శ్రీధర్ రావును కూడా ఏపీ ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. సమాచార ప్రసారం, ప్రజలతో ప్రభుత్వ కార్యక్రమాల అనుసంధానం వంటి అంశాల్లో ఆయన ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనున్నారు. పోచంపల్లి శ్రీధర్ రావు అంటే ఎవరో కాదు... ప్రముఖ కార్టూనిస్ట్ గా ఆయన పేరుప్రఖ్యాతులు అందుకున్నారు. ఈనాడు దినపత్రికకు సుదీర్ఘకాలం సేవలు అందించారు. మంతెన సత్యనారాయణ రాజు, పోచంపల్లి శ్రీధర్ రావు ఇద్దరూ రెండేళ్ల పాటు ఈ సలహాదారు పదవుల్లో కొనసాగనున్నారు. ప్రజారోగ్యం, సమాచార వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ నియామకాలు దోహదపడతాయని భావిస్తున్నారు.

# బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం: అమిత్ షా

-అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా

-బంగ్లాదేశీయులు ఇక్కడి వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం

-అలాంటి వారిని కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా భావిస్తోందని ఆరోపణ



భారతదేశంలో ఎక్కడ ఉన్నా బంగ్లాదేశ్ చొరబాటుదారులను వెనక్కి పంపిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులకు ముప్పుగా పరిణమిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారిని ఓటు బ్యాంకుగా చూస్తోందని ఆయన ఆరోపించారు.ఆ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తోందని విమర్శించారు. అసోంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటంతో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు.బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని కొనియాడారు. రాష్ట్రంలో పాతుకుపోయిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి బీజేపీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. గత 11 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు.

# శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం , క్రిస్టల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసు లిమిటెడ్ యాజమాన్యం రిమ్స్ కాంట్రాక్టర్స్ లేబర్ లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలి

### చట్ట బద్ధమైన హక్కులను, సౌకర్యాలను కాలరాస్తున్న శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలి

### ఏ ఐ కే యం యస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తాండ్ర ప్రకాష్ డిమాండ్




శ్రీకాకుళం వర్షం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 29 రిమ్స్ ఆసుపత్రిలో గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా సెక్యూరిటీ గార్డ్స్ పట్ల నిరంకుశంగా వ్యహరిస్తున్న శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం యొక్క లేబర్ లైసెన్సు తక్షణమే రద్దు చేయాలని జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారులును అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తాండ్ర ప్రకాశ్ డిమాండ్ చేశారు, ఈ రోజు ఉదయం 9 గంటలకు రిమ్స్ గేటు వద్ద రిమ్స్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ %×ఖీఖ% ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరా హారదీక్షలును ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రిమ్స్ ఆస్పత్రిలో వివిధ రకాల కాంట్రాక్టర్లు రాజ్యాంగయేతర శక్తి లాగా వ్యహరిస్తున్నారని జిల్లా అధికారులన్న,, ప్రజాప్రతినిధుల అన్నా ఏమాత్రం గౌరవం లేదని కనీస వేతనాలు అమలు చేయవలసిన బాధ్యత జిల్లా అధికారులదేనని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో %×ఖీఖ% జిల్లా కమిటీ సభ్యురాలు సవలాపురపు కృష్ణవేణీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసి గణేష్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం జీవో 138 ప్రకారం 18600 కనీస వేతనం ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆ జీవో అమలలో కాంట్రాక్టర్స్ నియంతల వ్యవహరిస్తున్నారని, కార్మికుల మధ్య చిచ్చు పెట్టీ వాళ్ళ మధ్య గొడవలు సృష్టించి వైట్ బ్లాంక్ పేపర్లు మీద సంతకాలు వేలిముద్రలు తీసుకొని అవి చేయని వారికి 30 వేతనాలు చెల్లించకుండా క్రూరంగా ఉన్నారు, సెక్యూరిటీ గార్డ్స్ కి గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించాలని వివిధ రకాలగా ఆందోళన పోరాటాలు చేస్తున్న శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం లో కనీస స్పందన లేదని తక్షణమే శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం వారు సెక్యూరిటీ గార్డ్స్ తో చర్చలకు రావాలని సమస్య పరిష్కారం కోసం చొరవ చూపాలని లేనిపక్షంలో పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

కార్మికుల పోరాటానికి ఇఫ్టూ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు పి. ప్రసాద్ సంఘీభావం

కార్మికుల రిలే దీక్షా శిబిరాన్ని ఐఎఫ్టియు ఏపీ రాష్ట్ర పూర్వాధ్యక్షులు పి. ప్రసాద్ ఈరోజు సందర్శించి తన సంఘీభావాన్ని ప్రకటించారు. కార్మికులు పోరాట దీక్షతో తమ కోర్కెల సాధన కోసం పోరాట మార్గాన్ని దీక్షను చేపట్టినందుకు అభినందిస్తూ సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిరవధికంగా సాగించాలని దశల వారీ పోరాటానికి సిద్ధపడాలని ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. యాజమాన్యం తక్షణమే కార్మికుల డిమాండ్లను పరిష్కరించే వైపుగా ముందుకు రావాలని, ఈ విషయంలో అధికారి యంత్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.

దీక్ష లో కూర్చున్నావారు జోగి వెంకటరమణ ,గురుగుబెల్లి లక్ష్మణరావు మామిడి సూర్యనారాయణ, మిర్తిపాటి హైమారావు, సంధ్య కాపురెడ్డి రాజేశ్వరి, శాంతి కుమారి, దుర్గాప్రసాద్, వాహనరావు, నరసింగరావు, కొప్పుల రాజశేఖర్, హేమలత యస్ సుమతిలి , యూనియన్ అధ్యక్షులు గొల్లపల్లి రాజులు ప్రధాన కార్యదర్శి బగాది శ్రీనివాసరావు మద్ది శ్రీను సిరిపల్లి ప్రసాద్ తనుకు సంతోషి,బండారి,శేశికళ,గోవిందమ్మ, సాదు శ్రీనివాస్ దామోదర రవి కుమార్ తాళ్ళవలస రామారావు సతివాడ రాజేంద్రప్రసాద్ బన్నా అప్పన్న, అన్నేపు సూర్యనారాయణ, తిరుమలరావు, చిన్నారావు జయప్రద, భాస్కరరావు బీబీ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



## 33 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మంచి మనసుకు నిదర్శనమని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. మంత్రి ఫరూక్ గారి క్యాంపు కార్యాలయంలో (రాజ్ టాకీస్) నందు 33,51,863 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్ కి విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 43 మంది బాధిత కుటుంబ సభ్యులకు వచ్చిన 33 లక్షల 51 వేల 863 రూపాయలను చెక్కుల రూపంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నంద్యాల నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అతి కొద్ది కాలంలోనే 3 కోట్ల రూపాయలను 426 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని ఫిరోజ్ తెలియజేశారు .. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియర్ ఖలీల్ , గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ , బింగుమల్లె శ్యామ్ సుందర్ గుప్తా , కామిని మల్లికార్జున మరియు వార్డు ఇన్చార్జిలో , టిడిపి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం

### -కేబినెట్ ఆమోదంపై హర్షం తెలిపిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు -కందుకూరుపై మాట నిలబెట్టుకున్న కూటమి పెద్దలకు ధన్యవాదాలు -జనవరి 4న కందుకూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం-నూతన సంవత్సర వేడుకలను క్రమశిక్షణతో జరుపుకోండి

### -ఇక నిరంతరం యజ్ఞంలా కందుకూరు అభివృద్ధి - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, :కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలుపుతూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపటంపై కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో మాట ఇచ్చిన విధంగా, కందుకూరు ప్రజల ఆకాంక్షను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, పునర్విభజన కమిటీ సభ్యులకు కందుకూరు నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజల అభిప్రాయాలు, ఆశలకు అనుగుణంగా తాము చేసిన పోరాటం ఫలించిందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. కందుకూరు చరిత్రలో ఇది మరిచిపోలేని అధ్యాయమని తెలిపారు. డిసెంబర్ 31న కందుకూరు నియోజకవర్గంను ప్రకాశం జిల్లాలో కలుపుతూ గెజిట్ విడుదలవుతుందని ఎమ్మెల్యే వివరించారు. కందుకూరు నియోజవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని, అదే సమయంలో తోటివారికి ఇబ్బంది కలగకుండా, శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. కందుకూరు పట్టణంలో 5.43 కోట్ల రూపాయలతో రోడ్ల వెడల్పు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. గుడ్లూరు రోడ్డు, సింగరాయకొండ రోడ్డులో త్వరలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. తర్వాత కోవూరు రోడ్డు, కనిగిరి రోడ్డులో ఈ పనులు మొదలవుతాయన్నారు. కందుకూరు పట్టణంలో అభివృద్ధి పనుల కోసం మరో 5 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపగా, త్వరలో నిధులు మంజూరు కానున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు. తన చిన్న కుమారుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా జనవరి 4వ తేదీన కందుకూరులో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడించారు. గుంటూరు శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, గుంటూరు వారి ఆధ్వర్యంలో



పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు కూడా అందిస్తామని చెప్పారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నియోజకవర్గ ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి పాల్గొన్నారు.

# డివైడర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, కందుకూరు పట్టణంలో 5.43 కోట్ల రూపాయలతో జరుగుతున్న డివైడర్, సెంట్రల్ లైటింగ్, ఇతర అభివృద్ధి పనులను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. టిడిపి నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి పామూరు రోడ్డు జంక్షన్ వద్ద పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పామూరురోడ్డు జంక్షన్ లో ఏర్పాటు చేస్తున్న సర్కిల్ పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. అక్కడి నుంచి పామూరు బస్టాండ్ వైపు నిర్మించిన డివైడర్, కరెంటు స్తంభాలు, డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన మొక్కలను దగ్గరగా గమనించారు. పనులు త్వర త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పామూరు రోడ్డు జంక్షన్ వరకు పనులు పూర్తికాగా, డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చెయ్యాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి దివి కొండయ్య చౌదరి విగ్రహం వరకు పనులను సంక్రాంతిలోపు పూర్తి చేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ గణపతి, ఏఈ



బాలాజీ, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, బెజవాడ ప్రసాద్, కాంట్రాక్టర్ గొంది నర్సింగరావు, షేక్ మున్న, తల్లపనేని రవీంద్ర, మంచిరాజు మురళి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గ్రీట్ విత్ గ్రీన్' పోస్టర్లను ఆవిష్కరించినరెడ్ క్రాస్ అధ్యక్షురాలు, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





నంద్యాల, డిసెంబర్ 29:-

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రూపొందించిన 'గ్రీట్ విత్ గ్రీన్' పోస్టర్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను బొకేలు, కేకులు వంటి సంప్రదాయ పద్ధతులకు బదులుగా మొక్కలు నాటి, విద్యాసామగ్రి అందజేసే విధంగా జరుపుకోవాలని జిల్లాలోని అధికారులకు పిలుపునిచ్చారు. ఇటువంటి కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా పెంపొందిస్తాయని ఆమె తెలిపారు. జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ అధికారుల నుండి సేకరించిన మొక్కలను ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాటడం, అలాగే సేకరించిన విద్యాసామగ్రిని వసతి గృహాలలోని విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, సెక్రటరీ, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ) అబ్దుల్ సమీతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీకి గుడ్ బై టిడిపిలోకి జాయిన్ అయిన ఎంపీపీ రామన మహాలక్ష్మమ్మ..

### - సాదర స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఉగ్ర..

వెలిగండ్ల, వెలిగండ్ల ఎంపీపీ రామన.మహాలక్ష్మమ్మ, వైస్ఎంపీపీ ఎర్రబోయిన.భారతి, మాజీ జెడ్పిటిసి రామన. తిరుపతిరెడ్డి, కొటాలపల్లి సర్పంచ్ రామన. భాస్కర్ రెడ్డి వైసీపీ నాయకులు నాగూర్ యాదవ్ తో సహా 160 కుటుంబాలు ఆదివారం వైసీపీని వీడి టిడిపిలో చేరారు. కనిగిరి అమరావతి గ్రౌండ్స్ ( టిడిపి) కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు జిల్లా టిడిపి పార్లమెంటరీ పార్టీఅధ్యక్షులు డాక్టర్ ముక్కు. ఉగ్రనరసింహారెడ్డి వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరంఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ, పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత గుర్తింపు ఇవ్వటం జరుగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి గెలుపు నకు అందరూ సహకరించి పార్టీ విజయానికికృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ బీరం. వెంకటేశ్వర రెడ్డి, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షులు కేలం.ఇంద్ర భూపాల్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డా. వెంకటసుబ్బారెడ్డి,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనా. ప్రతాప్ కుమార్, మాజీ టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి. వెంకటరెడ్డి, బీసీ నాయకులు మౌలాలి, సింగిల్ విండో డైరెక్టర్ సాల్మన్ రాజు, మండల క్లస్టర్ ఇంచార్జ్ మీనిగ. కాశయ్య, టిడిపి నాయకులు మోటాటి. సుబ్బారెడ్డి, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎత్తుకు పై ఎత్తుతో ఛాంపియన్‌గా నిలిచిన కుశాల్





విశాఖపట్నం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 29 : శ్రీ చెస్ అకాడమీ మరియు చైతన్య చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఓపెన్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్ 2025 ఎంవీపీ ఎస్3 స్పోర్ట్స్ అరేనా నందు ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్వాణి స్వీట్స్ డైరెక్టర్ ఎన్.ఎస్.ఆర్.ప్రభాకర్ వర్మ, విశిష్ట అతిథి దుబా & కో ఎండి, సీ ఏ.రమన చలం చేతులు మీదగా ఫిడే ఆర్బిటర్ నర్మ మరియు ఇంటర్నేషనల్ ఆర్బిటర్ నర్మ ఆర్బిటర్లు అందుకున్నారు. 8వ రౌండ్ ముగిసేసరికి తూది ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ అనంతపూర్ జిల్లాకి చెందిన కుశాల్ 7.5 పాయింట్లతో రూ.50వేలు నగదు బహుమతితో పాటు ట్రోఫీ, మొదటి స్థానం ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లాకు చెందిన కోట కల్పక్ హర్ష కీర్తన 7 పాయింట్లతో రూ.40వేలు నగదు బహుమతితో పాటు ట్రోఫీ, రెండవ స్థానం విశాఖ జిల్లాకి చెందిన అఖిల్ ప్రసాద్ 7 పాయింట్లతో రూ.30వేలు నగదు బహుమతితో పాటు ట్రోఫీ, మూడవ స్థానం ఓపెన్ క్యాటగిరిలో మొత్తం 35 స్థానాలు స్పెషల్ కేటగిరి ప్రైజెస్ లో 45 స్థానాలు మరియు వివిధ ఏజ్ కేటగిరి గ్రూపుల్లో నగదు బహుమతి మరియు 50 ట్రోఫీలు క్రీడాకారులు గెలుచుకున్నారు. మొత్తం రూ.6లక్షలు నగదు బహుమతి స్టేజ్ పై ఇవ్వడం జరిగింది. మొత్తం 582 క్రీడాకారులు పాల్గొనగా, వీరిలో కొంతమంది రేటింగ్ పెంచుకున్నారు. ఈ టోర్నమెంట్ ద్వారా కొత్తగా ఆడే వారికి రేటింగ్ సంపాదించుకున్నారు. ఏవిసిఏ ప్రెసిడెంట్ మరియు టోర్నమెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.బాబురావు, చెస్ అకాడమీ డైరెక్టర్ వి.శ్రీకాంత్, శ్రీ ఆంధ్ర చెస్ అసోసియేషన్ అఫిషియల్స్ చీఫ్ అడ్వైజర్ కె.వి.వి.శర్మ, ప్రెసిడెంట్ ఏ.సురేష్, సెక్రెటరీ కె.జగదీష్, చీఫ్ ఆర్బిటర్ జీ.వి.కుమార్, ఐ.ఏ.ఎస్ మణికంఠ రావు సెక్రెటరీ ఏవిసిఏ మరియు సహాని ఎస్3 స్పోర్ట్స్ ఎరీనా వి.బాలకృష్ణ రావు హానరబుల్ ప్రెసిడెంట్ ఏవిసీఏ పాల్గొన్నారు

# లోక కల్యాణం కోసం జీవనది ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సుదర్శన హోమం



హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 29 : జీవనది ఫౌండేషన్ ఆధ్వర్యంలో మౌలాలిలో వున్న శ్రీ కైలాసగిరి నరసింహ స్వామి వారి దేవాలయంలో శ్రీ సుదర్శన రక్షణ కవచ మహా హోమం నిర్వహించారు. ఈ హోమం సమాజ, దేశ ప్రజల క్షేమం మరియు ఫౌండేషన్ అభివృద్ధి కొరకు, అందులో గల సభ్యుల క్షేమం కోరకు జరిపించడం జరిగిందని జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఇంటి లక్ష్మి అన్నారు. ఈ హోమంలో జీవనది ఫౌండేషన్ సెక్రటరి హరి రఘు ప్రియ, వారధి ఫౌండేషన్ ఫౌండర్ హేమలత రెడ్డి, జాతీయఅధ్యక్షుడు పటోళ్ల శివ, జాతీయ ఉపాధ్యక్షురాలు భార్గవి, రామదేవి, మీడియా పి.ఆర్.వో శ్రీలత, రాష్ట్ర స్టేట్ అధ్యక్షురాలు కృష్ణకుమారి, రాష్ట్ర స్టేట్ ఉపాధ్యక్షురాలు సరిత, సునీత, జాయింట్ సెక్రటరీలు భాగ్య, శారద, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు. ముందు ముందు మరిన్ని మంచి మంచి కార్యక్రమాలు చేయాలని,సమాజ హితం కోరే ఇలాంటి మరిన్ని మంచి కార్యక్రమాలు జీవనది ఫౌండేషన్ నుంచి చేయడం జరుగుతుందని జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపకులు లక్ష్మి దుర్గ తెలియచేసారు. హోమంలో పాల్గొన్న సభ్యులందరికి ప్రత్యేకంగా జీవనది ఫౌండేషన్ సెక్రటరి హరి రఘుప్రియ ధన్యవాదాలు తెలిపారు.

# తెలుగు సాహిత్య సభల్లో అతిథిగా గౌరీ నాయుడు

## - సత్కరించిన కాకినాడ జిల్లా సాహితీ సంస్థల ప్రతినిధులు



పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 29 : సాహిత్య, సంగీత, సాంస్కృతిక కళా రంగాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కాకినాడలో డిసెంబర్ 27, 28 తేదీలలో నిర్వహించిన తెలుగు సాహిత్య మహాసభలలో పిఠాపురం యువ సాహితీవేత్త, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సోమసుందర్ లిటరరీ ట్రస్ట్ కన్వీనర్,పిఠాపురం మహారాజా కళాశాల అధ్యాపకుడు డాక్టర్ కిలారి గౌరీ నాయుడు అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాహిత్య సమ్మేళనానికి అధ్యక్షులుగా వ్యవహరించారు. రెండవ రోజు నిర్వహించిన సాహిత్య సెమినార్ లో పాల్గొని సాహిత్య కళా రంగాలపై ప్రపంచీకరణ ప్రభావం అనే అంశంపై ప్రత్యేక ప్రసంగం చేశారు. అలాగే జూనియర్, డిగ్రీ విద్యాసంస్థల విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతిక పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించి సూచనలు, సలహాలు అందించారు. ముగింపు సభలో సాహిత్య, సంగీత, సాంస్కృతిక, కళా రంగాల ఐక్యవేదిక అధ్యక్షులు చంద్రశేఖర రావు, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యురాలు ఎమ్మెల్సీ కె.పద్మశ్రీ, సమైక్య భారతి కాకినాడ జిల్లా అధ్యక్షుడు కొరుప్రోలు గౌరీ నాయుడు, సాహితీ స్రవంతి సంస్థ ప్రతినిధి వేదుల శ్రీరామ శర్మ, సాంస్కృతిక రంగ ప్రతినిధి వెంకట నరసింహ శాస్త్రి, సాహిత్య సభల నిర్వహణ కమిటీ సభ్యులు గౌరీ నాయుడుని సన్మానించారు. సన్మాన గ్రహీత గౌరీ నాయుడు మాట్లాడుతూ పుస్తకాలు అందరికీ అందుబాటులో ఉన్నప్పటికీ డిజిటల్ సాంకేతికత పెరుగుతున్న ప్రభావం యువతను మొబైల్ స్క్రీన్ లకు బానిసలుగా మార్చిందని తద్వారా పుస్తకాలు చదవాలనే ఆసక్తిని కోల్పోతున్నారని గౌరీ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. నేటితరం యువత, విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు వల్ల భాషా నైపుణ్యాలు, సృజనాత్మకత, ఏకాగ్రత పెంచుతుందని పేర్కొన్నారు. పుస్తకాలు చదవడం వల్ల ఆలోచన శక్తి, విశ్లేషణాత్మక నైపుణ్యాలు పెరుగుతాయి అంతేకాకుండా ఒత్తిడి తగ్గి మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని గౌరీనాయుడు తెలియజేశారు.

# మాలకొండకు హుండీల ద్వారా ఆదాయం రూ.61,38,701

వలేటివారిపాలెం మండలంలోని మాలకొండలో ప్రసిద్ధి చెందిన శ్రీమాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలోని హుండీలలో భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించగా నగదు రూ. 61,38,701లు ఆదాయంగా వచ్చినట్లు ఆలయ ఉపకమీషనరు, కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు. పర్యవేక్షణాధికారిగా గుంటూరు దేవాదాయశాఖ సహాయ కమీషనర్, జ్యూయలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ సైదమ్మ బాయి సమక్షంలో హుండీలను తెలిసి కానుకలు లెక్కించారు. కానుకల ద్వారా రూ. 58.87,491, అన్నదాన హుండీల ద్వారా రూ.2,51,270లు, భక్తులు నగదు కానుకగా సమర్పించారని చెప్పారు. బంగారం 83 గ్రాములు, వెండి 601 గ్రాములు, విదేశీ కరెన్సీ 143 డాలర్లు ఆదాయంగా సమకూరిందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో దేవస్థానం సిబ్బంది, బ్రాహ్మణులు పాల్గొన్నారు.




# ఎస్పీ హర్షవర్ధన్ రాజు చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న సి.యస్.పురం మండలం ఎస్సై వెంకటేశ్వర నాయక్



ప్రకాశం జిల్లా, సింహగర్జన ప్రతినిధి (ముత్యాల నరేష్ రెడ్డి) డిసెంబర్ 29 : ప్రకాశం జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలోని సి.యస్.పురం మండలంలో ఎస్ఐగా ఎం.వెంకటేశ్వర నాయక్ విధుల్లో చేరినప్పటి నుంచి నేటి వరకు కేసులు పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించినందుకు మరియు లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ చేసినందుకుగాను ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు చేతుల మీదుగా ఒంగోలులో ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రం అందుకున్న సి.యస్.పురం మండలం ఎస్సై వెంకటేశ్వర నాయక్ కు పలువురు అభినందనలు తెలియజేశారు.



# భైరవకోన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా ప్రమాణం చేసిన ముప్పాల శ్యామ్ సుందర్ రాజ్



ప్రకాశం జిల్లా, సింహగర్జన ప్రతినిధి (ముత్యాల నరేష్ రెడ్డి) డిసెంబర్ 29 : కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో త్రిముఖ దుర్గాదేవి (భైరవ కోన) ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ముప్పాళ్ల శ్యామ్ సుందర్ రాజు మరియు బోర్డు సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ముక్కు నరసింహ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై అభినందనలు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా ఈ పర్యాటక పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొని నూతన చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్యామ్ సుందర్ రాజుకు అభినందనలు తెలిపారు.

# గోశాల షెడ్ ను ప్రారంభించిన భారత్ డైనమిక్స్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఏ.మాధవరావు




అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 29 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానము గోశాలలో సుమారు రూ.17 లక్షల (సిఎస్ఆర్) నిధులతో నిర్మించిన షెడ్ ను భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (ప్రభుత్వ రంగ సంస్థ) చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఏ.మాధవరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ ఉన్నతాధికారులు సత్యనారాయణ, విశాఖపట్నం యూనిట్ జనరల్ మేనేజర్ శ్రీధర్ సింగ్ మరియు సిబ్బంది, దేవస్థానం డిప్యూటీ కమీషనర్ బాబురావు, పిఆర్ఓ అనకాపల్లి ప్రసాద్ మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుడ్ని దర్శించుకున్న భారత్ డైనమిక్స్ లిమిటెడ్ చైర్మన్ మాధవరావు



అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 29 : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (ప్రభుత్వ రంగ సంస్థ) చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఏ.మాధవరావు, ఉన్నతాధికారులు సత్యనారాయణ, విశాఖపట్నం యూనిట్ జనరల్ మేనేజర్ శ్రీధర్ సింగ్ మరియు సిబ్బంది దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ బాబురావు, పిఆర్ఓ అనకాపల్లి ప్రసాద్ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేయగా డిప్యూటీ కమిషనర్ బాబురావు శ్రీ స్వామివారి శేష వస్త్రమును, శ్రీ స్వామివారి ప్రసాదమును, శ్రీ స్వామివారి చిత్ర పటమును అందజేశారు.

# మద్యం అమ్మకాలు సమయ వేళలను సవరణ చేయాలి

ప్రకాశం జిల్లా, సింహగర్జన ప్రతినిధి (ముత్యాల నరేష్ రెడ్డి) డిసెంబర్29 : కొత్త సంవత్సరం సందర్భంగా మద్యం అమ్మకాల వేళలను సవరణ చేయాలని ఐద్వా జిల్లా నాయకులు సోమవారం పామూరు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షమీ మాట్లాడుతూ ఈనెల 30, 31 జనవరి ఒకటో తేదీ వరకు రాత్రులు ఏడు గంటలకు షాపులు మూసి ప్రజలకు సహకరించాలని సూచించారు. ఏడు గంటలకి తాగి రోడ్లపై వీర విహారం చేస్తున్నారని, మహిళలకు, ప్రయాణికులకు ఇబ్బందులుగా ఉన్నాయని తెలిపారు. కొత్త సంవత్సరం ప్రతి ఇంట్లో ఆనందంగా ఉండాలంటే మద్యం అమ్మకం అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కోటమ్మ, మస్తానమ్మ, ధనమ్మ, రమ్య తదితరులు పాల్గొన్నారు.



# న్యూ ఇయర్ సందర్భంగా జనవరి 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న "స'కుటుంబానాం" చిత్రం

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 29 : హెచ్.ఎన్.జి సినిమాస్, ఎల్.ఎల్.పి బ్యానర్ పై ఉదయ్ శర్మ రచన దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం స'కుటుంబానాం. రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు కీలకపాత్రలో పోషిస్తున్నారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా మధు దాసరి డిఓపిగా పనిచేశారు. ఎడిటర్ గా శశాంక్ మలి చేశారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర ట్రైలర్ కు సోషల్ మీడియా ద్వారా మంచి ప్రశంసలు వచ్చాయి. కొద్ది రోజుల క్రితం ప్రేక్షకుల ముందుకు రానున్న "స'కుటుంబానాం" చిత్రం కొన్ని అనివార్య కారణాల వల్ల చిత్ర విడుదల వాయిదా పడగా ఇప్పుడు న్యూ ఇయర్ సందర్భంగా 2026 జనవరి 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. 2026 సంవత్సరంలో అందరి జీవితాలు మరింత వెలుగు పొందాలని ప్రేక్షకులకు న్యూ ఇయర్ విషెస్ తెలుపుతూ "స'కుటుంబానాం" చిత్ర బృందం నూతన సంవత్సర సందర్భంగా జనవరి 1వ తేదీన ఈ చిత్రం విడుదల కానందుని తెలిపారు.

- **తారాగణం** :రామ్ కిరణ్, మేఘా ఆకాష్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, సత్య, శుభలేఖ సుధాకర్, రాజశ్రీ నాయర్, రచ్చ రవి, గిరిధర్, తాగుబోతు రమేష్, భద్రం తదితరులు.

– సాంకేతిక బృందం :రచన & దర్శకత్వం : ఉదయ్ శర్మ నిర్మాత : హెచ్ మహదేవ గౌడ్ సంగీతం : మణి శర్మ డిఓపి: మధు దాసరి ఎడిటర్ : శశాంక్ మలి కొరియోగ్రాఫర్ : చిన్ని ప్రకాష్, భాను, విజయ్ పొలాకి సాహిత్యం : అనంత శ్రీరామ్ ఆర్ట్ డైరెక్టర్ : పి.ఎస్. వర్మ ఫైట్స్ : అంజి, కార్తీక్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : రోహిత్ కుమార్ పద్మనాభ పి ఆర్ ఓ : మధు వి.ఆర్ డిజిటల్ : డిజిటల్ దుకాణం







# పొట్టి డ్రెస్ లో నభా అందాలు..

ఒకప్పుడు భాషతో సంబంధం లేకుండా వరుస చిత్రాలలో అవకాశాలు అందుకొని.. సడన్గా అవకాశాలు తగ్గిపోయి మళ్లీ ఇప్పుడు అవకాశాల కోసం ఎదురుచూస్తున్న హీరోయిన్స్ లో నభా నటేష్ కూడా ఒకరు. ముఖ్యంగా అవకాశాల కోసం ఎదురుచూడడంలో భాగంగానే సోషల్ మీడియా వేదికగా అందాలు వలకబోస్తూ అభిమానులను అటు దర్శక నిర్మాతలను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా బ్లాక్ కలర్ పొట్టి డ్రెస్ ధరించి.. అందాలు ఆరబోస్తూ అభిమానులను అలరించే ప్రయత్నం చేసింది ఈ ముద్దుగుమ్మ. బ్లాక్ కలర్ మినీ టాప్ అండ్ షార్ట్ తో నడుము అందాలను హైలెట్ చేస్తూ షేర్ చేసిన ఫోటోలు ఇంస్టాగ్రామ్ లో మంట రాజేస్తున్నాయి. మొత్తానికైతే ఈ మధ్యకాలంలో గ్లామర్ వలకబోస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న నభా నటేష్ మరోసారి తన అందాలతో మెస్మరైజ్ చేస్తోంది. ప్రస్తుతం ఈమె ఇంస్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఫోటోలకు అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా నభాకి అవకాశాలు వస్తాయేమో చూడాలి. నన్ను దోచుకుందువటే అనే సినిమా ద్వారా హీరోయిన్గా తెలుగు తెరకు పరిచయమయ్యింది ఈ ముద్దుగుమ్మ.. సుధీర్ బాబు హీరో గా వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. 2018లో వచ్చిన ఈ సినిమా కంటే ముందే కొన్ని కన్నడ సినిమాలలో కూడా నటించింది. ఇక పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా నటించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో హీరోయిన్ గా నటించి తెలుగు





ప్రేక్షకులకు మరింత దగ్గరయింది. ఇందులో తన అందంతో నటనతో మరింత పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా ఈ సినిమాలో గ్లామర్ తో ఆకట్టుకోవడంతో ఆ తర్వాత కొన్ని సినిమాలలో అవకాశాలు లభించాయి. అలా డిస్కో రాజా, అదుగో, అల్లుడు అదుర్స్, సోలో బ్రతుకే సో బెటర్, మాస్ట్రో ఇలా తదితర సినిమాలలో నటించి అభినయంతో మంచి మార్కులు వేయించుకుంది. ఈ సినిమాలు ఈమెకు అవకాశం ఇచ్చినా ఇస్మార్ట్ శంకర్ రేంజ్ లో సక్సెస్ అయితే అందించలేదు. ఆ తర్వాత మధ్యలో యాక్సిడెంట్ అవ్వడంతో కొంతకాలం సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడు మళ్లీ తిరిగి కోలుకొని సినిమాలు చేస్తోంది. అందులో భాగంగానే నిఖిల్ స్వయంభూ సినిమాలో నటిస్తోంది. ఇందులో అదిరిపోయే పాత్రలో నటిస్తున్నట్లు ఈమె ఫస్ట్ లుక్ పోస్టర్ని కూడా ఈమె పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ఇక నభా చేతిలో ఈ సినిమా తప్ప మరో సినిమా లేదు ప్రస్తుతం గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ అటు జిమ్లో నిత్యం వర్కౌట్స్ చేస్తూ ఫిట్నెస్ మెయింటైన్ చేసే ప్రయత్నం చేస్తోంది నభా నటేష్. ఇదిలా ఉండగా మొన్నా మధ్య ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె యాక్సిడెంట్ తర్వాత వర్కౌట్స్ చేయడాన్ని మరింత ఇష్టపడుతున్నాను అంటూ తెలిపింది. శరీరంపై అవగాహన పెరిగింది. మొబిలిటీ ఎక్సర్సైజులు, స్విమ్మింగ్, డాన్సింగ్ వంటివి ఎక్కువగా చేస్తున్నాను. యాక్సిడెంట్ కి ముందు హీరోయిన్ కాబట్టి ఏదో చేస్తున్నా అనేటట్టు ఉండేదాన్ని.. కానీ ఇప్పుడు నా ఆలోచన పూర్తిగా మారిపోయింది అంటూ తెలిపింది నభా నటేష్.

# ఓటీటీ తెరపైకి 'మోగ్లీ'



రోషన్ కనకాల హీరోగా వరుస సినిమాలు చేసే ఉద్దేశంతో కనిపిస్తున్నాడు. ఫస్టు మూవీతోనే నటన పరంగా మంచి మార్కులు కొట్టేసిన రోషన్, ఇప్పుడు తన రెండో సినిమాతో ఆడియన్స్ ను పలకరించడానికి సిద్ధమవుతున్నాడు. ఆయన హీరోగా ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చిన సినిమానే 'మోగ్లీ'. విశ్వప్రసాద్ నిర్మించిన ఈ సినిమాకి సందీప్ రాజ్ దర్శకత్వం వహించాడు.

కాలభైరవ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమా, ఈ నెల 13వ తేదీన థియేటర్లకు వచ్చింది. థియేటర్ల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ ను రాబట్టుకున్న ఈ సినిమా, నెల తిరక్కుండానే ఓటీటీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ఓటీటీ హక్కులను 'ఈటీవీ విన్' వారు దక్కించుకున్నారు. జనవరి 1వ తేదీన ఈ సినిమాను విడుదల చేయనున్నట్టుగా అధికారిక ప్రకటన చేశారు. అందుకు సంబంధించిన పోస్టర్ ను వదిలారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే, 'పార్వతీపురం' అనే ఒక మారుమూల గ్రామంలో 'మోగ్లీ' నివసిస్తూ ఉంటాడు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన మోగ్లీ, అందరూ తనవాళ్లే అనే ఉద్దేశంతో కలిసిపోయి బ్రతుకుతుంటాడు. అలాంటి అతను ఆ ఊరికి కొత్తగా వచ్చిన 'వర్ష'ప్రేమలో పడతాడు. అక్కడి నుంచే అతనికి కష్టాలు మొదలవుతాయి. వాటిని ఆయన ఎలా అధిగమించాడు? అనేదే కథ.

Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com




Sreemitra TOWNSHIPS PVT. LTD.
NCD NIKHILA CONSTRUCTIONS AND DEVELOPERS
MUKUNDA JEWELLERY
BHAMA EMPORIO
VIYARA 925 SILVER JEWELLERY
Shreenija
OUR PARTNERS
FNCC
MERAHOARDINGS
సింహగర్జన
PRACHARAM MEDIA WE BUILD YOUR BRAND